# కలిమాయ

## ఇంద్రజిత్

ఏదిక్కుమాలినవాడు ఏది చెప్పినా- దాన్ని తూచా తప్పకుండా ఆచరించడం...

ఏ తలకుమాసినవాడు ఏది చెబితే- దాన్ని కాదనకుండా పాటించడం- గత 10 సంవత్సరాల నుంచీ అలవాటుగా మారిపోయింది.

పూసిందే- పూయడం. రాసిందే- రాయడం. మింగిందే- మింగడం. శరీరం తూట్లుపడేలా పొడిపించుకోవడం ఆనవాయితీగా మారిపోయింది.

ఏ పుట్టలో ఏపాముందోననే వీక్‌నెస్‌తో... చెప్పిందల్లా... చేసి చేసి గుండె బండలా మారిపోయింది.

కానీ-

ఆవగింజలో అరవంతైనా నా నడుంనొప్పి- కీళ్ళనొప్పులు మాత్రం తగ్గడంలేదు సరికదా- డబ్బుకి డబ్బుపోయి శనిపట్టినట్లయ్యింది.

బయటకుపోలేక... ఇంట్లోవాళ్ళని శ్రమపెట్టలేక... బాధతో ఇంట్లో వుండలేక మనసులో దిగులు గూడు కట్టుకోసాగింది.

మోసం.. ద్వేషం.. ఈర్ష్య.. అసూయ.. కోపం.. చాదస్తం.. అన్నీ కట్టకట్టుకొని ఈ వృద్ధాప్యంలో... ఈ రిటైరమెంటు వయస్సులో ప్రవేశించినయ్.. అన్న భరించలేక భరిస్తూ- చావలేక చస్తూ- ఊరుపొమ్మంటున్నా... కాడు రమ్మంటున్నా కుమిలిపోతూ... నాలోని బాధని.. దుఃఖాన్ని కన్నీళ్ళని... కళ్ళలోనే ఇంకిపోయేలా చేసుకొంటూ బ్రతుకీడుస్తున్నాను భరించలేకపోయినా.

'హే భగవాన్' అంటూ భగవంతుడ్ని ప్రార్థించా.. అనేకసార్లు. ఆయన కూడా బిజీ యుగంలో బిజీ అయిపోయాడనుకుంటూ... ప్రార్థించడం కూడా మానేశా.

నా భార్య అరుంధతి పొద్దస్తమానం నాముఖాన్ని చూస్తూ కూచోలేక కాబోలు- పది నిముషాల్లో వస్తానని చెప్పి బయటికి వెళ్ళి అరగంట దాటింది. కోపం వచ్చినా... దాన్ని ఏమీ అనలేక పెదవి విప్పడంలేదు. పెళ్ళయిన దగ్గర నుంచీ ఇప్పటిదాకా నాసేవలోనే మునిగిపోయిన దానికి అప్పుడప్పుడూ విశ్రాంతి ఇవ్వడం తప్పనిసరని వదిలిపెడుతున్నానీమధ్య. నాలుగు బజార్ల కవతల తన తమ్ముడు కైలాసం ఇంటికెళ్ళింది వాళ్ళ పిల్లలతో కాస్సేపు కాలక్షేపం చేసి వస్తానంటూ.

బయట తలుపులవైపు చప్పుడైతే ఆలోచనా సాగరంలోంచి బయటపడి అటుగా చూశాను. 'కుక్క'...

''ఛాయ్'' అంటూ ఎక్కడలేని ఓపిక తెచ్చుకొని అదిలించాను పడకకుర్చీ పక్కనున్న కర్రతో. లేవబోతుంటే 'కలుక్కు' మంది మళ్ళీ నడుందగ్గర. లేవలేక కూర్చుంటూ 'అమ్మా' అంటూ కూలబడిపోయాను మళ్ళీ పడక కుర్చీలో.

రాగి మరచెంబులో నీళ్ళు కొద్దిగా త్రాగి నడుం వాల్చాను వెనక్కి- కాస్త సర్దుకున్నట్లుంది నడుము హాయిగా ఫీలయ్యా!

''ఛా.. ఛయ్ వెధవకుక్కలు, పాడుకుక్కలు. కుక్క లోపలికొస్తుంటే కాస్త అదిలించగూడదటండీ...'' రాగాలు తీస్తూ ఇంట్లో పాదం పెట్టింది నా భార్య అరుంధతి.

ఏం మాట్లాడితే ఏమొస్తుందోనని... దాని నోటికి భయపడి మౌనం వహించాను. ''కైలాసం వస్తున్నాడు లేవండి నిద్రలోంచి'' హెచ్చరిస్తున్నట్లు చెప్పి వంటింట్లోకి పోయింది చకచకా అడుగులు వేస్తూ.

స్కూటరు ఆగిన శబ్దం. కళ్ళుతెరిచి గుమ్మంవైపు చూశాను.

''ఏం బావగారూ బాగున్నారా'' వస్తూనే కుశల ప్రశ్న వేశాడు కైలాసం.

తలవూపాను మౌనంగా వెనక వచ్చిన వ్యక్తిని పరీక్షగా చూస్తూ.

''ఇతను తాళాలు బాగుచేసుకొనే వ్యక్తి. అళ్ళ నాన్నకి కూడా మీలానే నడుం నొప్పట. రెండు రోజుల్లోనే తగ్గిపోయిందట. ఓ కోయదొర కొన్ని వనమూలికలు, కొన్ని మసాలాదినుసులు, కొన్ని భస్మాలు కలిపి వండి తైలం తయారుచేసి ఇచ్చాడట. వాళ్ళ తండ్రి ఇప్పుడు పరిగెడుతున్నాడట. డబ్బులు తీసుకోడట. సేవ చేస్తాడుట. రెండు వందలు కర్చుతో రెండు రోజుల్లో నడుంనొప్పి మాయం చేస్తానని చెప్పాడు.'' స్టూలు మీద కూర్చుంటూ విషయం టకటకా చెప్పాడు కైలాసం వచ్చినంత స్పీడుగా.

''ఎవర్నిపడితే వాళ్ళని నమ్మకూడదు కైలాసం. ఇది కలికాలం. ఎక్కడ కలిశాడితను?'' అడిగాను అతని వాలకం, అతని చూపులూ చూసి అనుమానంగా.

''టీస్టాల్‌లో కలిశాడు. పాపం మంచివాడిలాగే వున్నాడు. నేను నా కొలీగ్ ప్రకాశం మీగురించి మాట్లాడుకుంటుంటే విని చెప్పాడు. రెండు వందలేగా... ఇప్పటికి 10 సం.రాల నుంచీ ఎంత కర్చు పెట్టలేదూ! ఇదీ చూద్దాం. నయమైతే సరి. లేకపోయినా పోయేది రెండు వందలు... అందుకే తీసుకొచ్చా'' అన్నాడు ఏదో ఘనకార్యం సాధించినవాడిలా కైలాసం.

''ఇది స్పీడుయుగం. ఎన్నో ఇంగ్లీషు మందులు, హాస్పటల్స్.. డాక్టర్లు వుండగా... ఏమిటిది చాదస్తం'' అన్నాను నేను అనుభవాలు గుర్తుకు వచ్చి నీరసంగా ముఖంపెట్టి.

''ఇదీ చూడండీ మారాజా! మాదీ డబ్బుకోసం కాదు. సామాను మీరే తెచ్చుకోండి. చేసిపెడ్తాం'' అన్నాడు పక్కన వచ్చినవాడు బతిమిలాడుతున్నట్లుగా ముఖంపెట్టి.

''పనిమాని స్కూటరెక్కిచ్చుకోనల్లా అతగాడిని తీసుకొస్తే కాదంటారేవిటండీ... వేలకి వేలు తగలెట్టారు. రెండొందల్లో పోయేదేముందీ? వచ్చేదే ముందీ. నువ్వెళ్ళి కావలసిన సామానుకొని పట్టుకు రారా కైలాసం. ఆయన చాధస్తం అంతేకానీ..'' అంటూ పురమాయించింది నా శ్రీమతి వంటింట్లో నుంచి వస్తూ విసురుగా.

అక్కగారి ఆజ్ఞతో లేచి బయలుదేరాడు కైలాసం స్కూటర్‌తో బయ్‌మంటూ.

''బూడిదలో పోసిన పన్నీరౌతుందేమో అరూ'' అన్నాను అనువయింపుగా.

''కైలాసం ఎంత బాధపడతాడు- కాదంటే! మీ మంచికోసమేగా. మీ ఆరోగ్యం బాగుపడాలనే తపన తప్ప మరో ధ్యాసలేదు వాడికి'' కైలాసాన్ని మెచ్చుకుంటూ నన్ను మాట్లాడనీయకుండా లోపలికి పోయింది అరుంధతి వంటలో నిమఘ్నమైనదానిలా.

''అయినా ఈ వయస్సులో వచ్చే రోగాలు తగ్గుతాయా... నీపిచ్చిగానీ'' అన్నాను నీరసంగా, కాస్త బిగ్గరగా దగ్గుతూ.

''అలాగని ప్రాణాలు తీసుకుంటామా. దేవుడెంత కాలం బ్రతకమంటే అంతకాలం బ్రతకాల్సిందే.

చావు రమ్మంటే చెప్పివస్తుందా... బ్రతికేది దేనికి.. చావడానికా! నిండూ నూరేళ్ళు బ్రతకాల్సిన మా చెల్లెలు లక్ష్మమ్మ కొడుకు... ఏమైపోయాడు అర్ధాంతరంగా పోలా'' గలగలా వంటింట్లోంచి చెబుతూనే వుంది అరుంధతి.

''సర్లే ఆపు నీసోది. మొదలుపెడితే ఆపవు'' అన్నాను గద్దింపుగా.

''నా పసుపు కుంకుమ పదికాలాలుండేట్లు నా తమ్ముడేదో పాటుపడుతుంటే.. అలా కోపగించుకుంటారేం?'' సన్నగా ఏడుపు లంకించుకుంది అరుంధతి.

''ఛీ.. పాడుజన్మ'' అని నన్ను నేనే తిట్టుకొని పడక్కుర్చీలో వెనక్కి నడుంవాల్చి కళ్ళు మూసుకున్నాను.

● ● ●

మర్నాడు ఉదయాన్నే వచ్చిందో సుందరాంగి. తీసిన తలుపు మీద కొడుతూ...

''పరంధామయ్యగారిల్లు ఇదేనా బాబు'' అంటూ వాకిలి గుమ్మందగ్గర ప్రత్యక్షమైంది.

''ఏయ్ ఎవరో చూడు...'' అంటూ అరుంధతిని పిల్చాను అర్థంకాక.

''ఎవరూ?'' అంటూ వాకిలి దగ్గరికి వెళ్ళి చీటీ చూసి లోపలికి ఆహ్వానించి స్టూలుపై కూర్చోపెట్టింది నా భార్య అరుంధతి ఆ సుందరాంగిని.

''తమ్ముడు కైలాసం పంపాట. తైలం చేయడానికొచ్చింది'' చెప్పింది విషయం అరుంధతి.

''నిన్నువచ్చినవాడు...'' అడిగాను అనుమానంగా ఆమెవైపు చూస్తూ పరీక్షగా.

''మా చిన్నోడు బాబూ... ఆడు పన్లో వుండి నన్ను పంపాడు'' చెప్పింది అపరిచితవ్యక్తి.

అశోకవనంలో సీత ప్రక్కనుండే సుందరాంగిలా వుంది. పెద్దబొట్టు.. భారీ శరీరం.. నోట్లో కిళ్ళీ నములుతూ... తడవకోసారి బయటికెళ్ళి వుమ్మేసి వస్తుంది.

''దినుసులు తెప్పిచ్చిన్రాదొరా!'' అడిగింది ఆలస్యం భరించలేక కాబోలు.

''నిన్నే తెచ్చాడు మా తమ్ముడు. ఇక నువ్వు వండడమే తరువాయి. అన్నీ తెచ్చి హాల్లో పెడతాను. వండుదుగానీ'' అంటూ లోపలికి పోబోయింది అరుంధతి.

''గాసు పొయ్యేనా? పాతిక నిమ్మకాయలు తగ్గకూడదు. లేకుంటే నొప్పి తగ్గదు'' అంది.

''అన్నీ మీ తమ్ముడు చెప్పినట్లే మా తమ్ముడు తెచ్చాడు'' చెప్పింది అరుంధతి.

''వంటింట్లో పెట్టకు- అన్నీ ఇక్కడ హాల్లోకి పట్రా'' అన్నాను విసుక్కుంటూ అరుంధతితో.

ఆమెవైపు చూడకుండా క్రిందికి చూస్తూ... కార్ఖానా వంటింట్లో పెడతారేమోననే అనుమానంతో చిరాకుగా


''లేదొరా! మీ ముందలే వండుతా!'' నేను అనుమానిస్తున్నానని కనిపెట్టి దాని భాషలో అంది.

నిమ్మకాయరసం, యాలిక్కాయలు, లవంగాలు, కుంకుమపువ్వు, కొబ్బరినూనె... అన్నీ కలిపి స్టౌవ్ మీద పెట్టి వండిందో అరగంట. ఓ సీసాలో పోసింది ఆరిపోగానే ఆయిల్‌నంతా.

అంతలో కైలాసం వచ్చాడు బయటి నుంచీ హడావుడిగా.

''వచ్చావా! ఆయిల్ తయారుచేయడం కూడా అయిపోయిందా!'' అడిగాడు ఆశ్చర్యంగా.

''అవ్ దొరా.. దీంట్లో కొన్ని భస్మాలేసినావంటే మంచిగ పన్జేస్తది. నొప్పి



రెండు రోజుల్లో గుంజికెస్తది. ఔమల్లా'' చెప్పింది నమ్మకంగా నటిస్తూ. మధ్య మధ్యలో బయటికిపోయి కారాకిళ్ళీ వూసుకుంటూ సుందరాంగి.

''మరి భస్మాలు నీదగ్గర వున్నాయా!'' అడిగాడు కైలాసం ఆమెని, జేబులో చెయ్యిపెట్టుకొంటూ.

''లే.. కొట్లోవుంటై. గీబస్తీల బేగంబజార్ల వుంటై. గాడికి పోయి గీతైలం కలిపి రెండు దినాలు నానబెట్టి ఓ రెండు దినాలు ఒంటికి పూయాల. గంతే... మల్లా జన్మల నొప్పిరాదు మారాజా.'' చెప్పింది సుందరాంగి యాక్షన్ చేస్తూ చేతులని గాలిలో వూపుతూ.

''సరే! భస్మాలు ఎంతౌతయ్?'' అడిగాడు కైలాసం సంకోచిస్తూ.

''గెంత... తులం, గ్రాములెక్కల. గిరిపై- యాభై గుండొచ్చుదొరా. గెప్పుడో మా అబ్బకొచ్చినపుడు తెచ్చినమ్. గిప్పుడు తెల్వదు. కొట్టోలు సెప్తరు. ఔమల్లా''

అంది వచ్చీరాని తెలుగుని ఖూనీచేస్తూ. సుందరాంగి- ''తైలం ఆరేలోగా భస్మం పొయ్యాల!'' అంది.

''సరే... సీసా తీసుకొని వెళ్ళిరా తమ్ముడు'' ఆజ్ఞ జారీ చేసింది అరుంధతి.


''సరే పద.'' అంటూ సీసా తీసుకొని బయలుదేరాడు కైలాసం.

'ఫస్టు తారీకు నిన్ననే కదా పర్లేదు' అనుకున్నాను వెళ్ళిపోతున్న కైలాసాన్ని చూసి మనసులో.

● ● ●

తైలం సీసా ఎదురుగా స్టూలుమీద పెట్టివుంది. మోకాళ్ళమీద గడ్డం అనించి దానివంకే చూస్తున్నా

## శ్రీకాంత్ అవాకులు



నిన్నామొన్నటివరకూ బుద్ధిమంతులు అనిపించుకున్న శ్రీకాంత్, ఇప్పుడిప్పుడే తన అహాన్ని ప్రదర్శించడం మొదలుపెట్టాడా?... 'నిజమే' అంటున్నారు పరిశ్రమలోని పెద్దలు కొందరు. ఈమధ్య శ్రీకాంత్ అట్టర్‌ఫ్లాప్ అయిన 'మాణిక్యం' సినిమా 'మన నేటివిటీకి దగ్గరగా వుంటుందని వప్పుకున్నానని, కాని ఆ సినిమా వప్పుకోవడం ఎంత పెద్ద పొరపాటో తర్వాత తెలిసివచ్చిందని, కాబట్టి ఇకమీదట 'మొహమాటం'తో సినిమాలు వప్పుకోనని' స్టేట్‌మెంట్ ఇచ్చాడు. అంటే ఇది మరో కోణంలో 'ముత్యాల సుబ్బయ్య'ను ఎత్తిపొడవడమేనని అందరికీ అర్థమయింది. 'మాణిక్యం' సినిమా అట్టర్‌ఫ్లాప్ కావడం ఆ చిత్ర దర్శకుడు ముత్యాల సుబ్బయ్యనే ఆశ్చర్యపరిచింది. ఒక చిత్రం జయాపజయాలు ముందుగానే దర్శకుడికి తెలియవు కదా? ఏదేమయినా శ్రీకాంత్ ఆ 'మంచి' దర్శకుడిని కించపరిచేవిధంగా అలా అనకుండా వుండివుంటే ఎంతో బాగుండేదని అందరూ అంటున్నారు.

-జె.వి. బాబు

న్నేను. పది నిముషాలు గడిచింది.

''ఎంత మోసం- ఎంత మోసం. సగం జీతం కాస్త ఈపాడు తైలానికి పెట్టి పాపం ఎన్ని అవస్థలు పడుతున్నాడో కైలాసం'' బయటి నుంచి వస్తూ గలగల చెప్పుకుపోతుంది అరుంధతి లబలబ మొత్తుకుంటూ.

''ఎంతైందేమిటి?'' అర్థంకాక అడిగా నా శ్రీమతిని.

''రెండు వందల్లో అయిపోతుందని చెప్తే నిజమేననుకొన్నామా! ఓ వెయ్యిదాకా...''

చెప్పుకుపోతున్న ఆమెకు అడ్డుకట్టవేస్తూ...

''నమస్కారమండీ పరంధామయ్యగారూ!'' అంటూ నిలయ విద్వాంసుడిలా రోజూ వచ్చే పక్కింటి సుబ్బారావు వచ్చాడు లోపలికి.

''ఏమిటి మాష్టారు సీసాలో'' వస్తూనే అతని కంట్లో పడ్డ సీసాను చూస్తూ అడిగాడు సుబ్బారావు ఆశ్చర్యపోతూ.

'కొత్తవస్తువేదైనాసరే కనబడితే చాలు ఆరాటం ఆగదు వెధవికి' అనుకొంటూ... ''మానస సరోవరం నుంచీ మా మరదలు పంపించింది. సర్వరోగ నివారణి. ఆస్మా, ఫిట్సు, గుండెపోటు, రక్తపోటు, షుగరు, కాన్సరు, నడుంనొప్పులు నిముషాల్లో పోతాయట. వాళ్ళు వాడి చూసి మాకు పంపారు'' చెప్పాను తడుముకోకుండా విసుగుతో.

''బాబ్బాబు నాగుండెపోటు, షుగరు విషయం మీకు తెల్సిందేకదా... పక్కింటివాడిని నన్నూ కనిపెట్టి చూడండి. నాకూ తెప్పించకూడదూ'' అన్నాడు ఏదో దొరకదన్నట్లు, జారిపోతుందన్నట్లు భావనతో సుబ్బారావు ఆదుర్దాగా.

''అందుకే... నిన్ను చూస్తే కోపం వచ్చేది. నువ్వు గుర్తురాకపోవడమేమిటి? ఇందులో సగం నీకే!'' అన్నాను ఎలా స్పందిస్తాడోనని ఆప్యాయంగా.

''స్నేహానికి ప్రాణమిచ్చే మీరంటే నాకందుకే ఆ ఇది'' అన్నాడు పరమానందంతో పొంగిపోతూ సుబ్బారావు.

''సీసా తెచ్చుకో. సగం పోసుకొని సగముంచు'' అన్నా: అంతే... అదే అదనుగా రాకెట్ వేగంతో ఇంట్లోకెళ్ళి సీసాతో ప్రత్యక్షమై సగం పోసుకున్నాడు సుబ్బారావు. సంకలెగరేసినంత పని చేస్తూ బయటకు పోబోయి ఆగి... ''అసలు విషయం మరిచాను. దీనికి డబ్బు...'' అంటూ తటపటాయిస్తూ అడిగాడు సుబ్బారావు. ''ఎంతోనా? మీకదేం పెద్ద కర్చు కాదనుకోండి. అయినా ఆరోగ్యానికెంత కర్చుపెడితేనేం? ఓ రెండు వేలు'' చెప్పాను అతని వీక్‌నెస్ కనిపెట్టి.

''ఇంతేనా? ఓ పదివేలుంటుందేమోననుకున్నా! తీస్కోండి.'' అంటూ రెండువేలు లెఖ్ఖపెట్టి నా ఒళ్ళో పడేశాడు. సీసా తీసుకొని చక్కాపోయాడు.

ఇంకెవరైనా వస్తే... మళ్ళీ సగం వాటాకొస్తారేమోననుకొని- డబ్బుల వంక సీసావంక చూసి నవ్వుకొని తలగడ కింద డబ్బుదాచాను. బతుకునుకోరే బామ్మర్దికిద్దామనుకుంటూ.

''ముత్య భస్మమనీ... నవరతన భస్మమనీ- ఇంకేదో బొంగు భస్మమనీ దాని పిండాకూడని... రకరకాల పౌడర్లు అందులో వేయించి... డబ్బంతా గుంజారటండీ ఆ కొట్టువాడు, ఆరాక్షసీ కలసి. అదిసరే సీసాలో సగమాయిల్ వుందేమిటి? ఒలికిపోయిందా ఏం ఖర్మ. డబ్బుపోయి శనిపట్టినట్లు'' గలగలా వాగేస్తుంది అరుంధతి. విషయమంతా చెప్పివాపోయింది. తమ్ముడు పడినపాట్లు ఆటోకయిన ఖర్చు.. అదంతా లెఖ్ఖకట్టి ఓ పదిహేనుదాకా వదిలినయ్. జీతం కాస్త తిరపతి పోకుండా క్షవరమయిందని తమ్ముడి మీద ప్రేమతో తెగ బాధపడిపోతుంది అరుంధతి.

''ఇది కలికాలం.. మోసాల వలయం. పనిచేయకుండా బ్రతకడం నేర్చుకున్నకాలం. ఎవరి స్వార్థానికి వాళ్ళు, అవతలివాడి వీక్‌నెస్‌ని క్యాష్ చేసుకునే కాలం. నిజాయితీకి స్థానంలేని రోజులు. అవకాశం వచ్చిందని ఓ ఉపన్యాసం దంచాను. అందుకే ఆయిల్‌లో సగం అమ్మేశా సుబ్బారావుకి. ఇదిగో రెండు వేలు...'' అంటూ దిండుక్రింద డబ్బుతీసి ఇచ్చాను కైలాసానికిమ్మని. డబ్బు చేత్తో పట్టుకొని అరుంధతి ఏదో అడగబోయేంతలో పక్కింటి సుబ్బారావు మళ్ళీ వచ్చాడు హడావుడిగా.. రొప్పుతూ.. రోస్తూ-.

''ఆమూలమీద రాజలింగం లేడూ... అతనికి చిన్నప్పటి నుంచీ ఫిట్‌షట. పాపం... తమరు మళ్ళీ తెప్పించుకుందురు...''. అంటూ ఓ రెండువేలు అక్కడిపెట్టి మిగతా సగం ఆయిల్ సీసా తీసుకుపోతూ వెనక్కివచ్చి...

''ఇదివాడే విధానం చెప్పలేదు తమరు'' అడిగాడు అనుమానంగా లక్కీ ఛాన్సు కొట్టినట్లు సంబరపడుతూ.

''తమరు అడిగారు కాదు. నేచెప్పానుకాదు. మామూలుగా ఇది. అని నేచెప్పేంతలో... ఉదయం రెండు, సాయంత్రం రెండు స్పూన్లు భోజనం తర్వాత అంతేగా. టానిక్కులా అన్నమాట సరేసరే.'' అంటూ బాణంలా దూసుకుపోయాడు. నేనూ నా భార్య ఒకళ్ళనొకళ్ళం చూసుకొని బాధలన్నీ మరచిపోయి- విస్తుపోయి. అతను వెళ్ళినవైపే చూస్తుండిపోయాం. నడుంనొప్పి ఆకాస్సేపు ఎటుపోయిందో గుర్తులేదు నాకు. మాయ.. సర్వం మాయ.. 'అంతా కలి మాయ' అనుకొని కళ్ళు మూసుకున్నాను మనసుతో.

★

